ఆహారంలో నాణ్యత పాటించకుంటే చర్యలు

మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఆహార పదార్థాలు విక్రయించే హోటళ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిల్వ ఉన్న వాటిని అమ్మితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక ఉండి రోడ్డులోని విజయ మెస్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాడైపోయిన వాటిని ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను ఆయన గుర్తించారు. ఇవి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయన్నారు. తక్షణమం వాటిని బయటపడేయాలని ఆదేశించారు. అంతేకాకుండా హోటల్ యజమానికి అపరాధ రుసుం విధించడంతోపాటు తాత్కాలికంగా హోటల్‌ను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో కమిషనర్‌తోపాటు అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎంహెచ్‌ఒ చైతన్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ పాల్గొన్నారు.

కౌలుదారునికి.. రుణం ఏది..!

ప్రభుత్వాలు మారినా కౌలురైతుల పరిస్థితుల్లో మాత్రం మార్పు లేకుండాపోయింది. తాము అధికారంలోకి వస్తే కౌలురైతులను అన్నిరకాలుగా ఆదుకుంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక కాడి కింద పడేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కౌలురైతులకు మంజూరు చేసిన పంట రుణాల లెక్కలే అందుకు ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పొచ్చు.

రెండు జిల్లాల్లో లక్షా 52 వేల మందికి కౌలుకార్డులు మంజూరు

44 వేల మంది కౌలురైతులకే రుణాలు

పశ్చిమలో 24 వేల మందికి రూ.162 కోట్లు

ఏలూరు జిల్లాలో 20 వేల మందికి రూ.140 కోట్లు

అత్తెసరగానే కౌలురైతులకు రుణాల మంజూరు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా కౌలురైతులు ఉన్న జిల్లాలో ఏలూరు, పశ్చిమగోదావరి మొదటిస్థానంలో ఉన్నాయి. జిల్లా వ్యవసాయ సాగులో 70 శాతానికిపైగా కౌలురైతులే సాగు చేస్తున్నారు. వ్యవసాయ సాగు చేస్తున్న కౌలురైతులకు మాత్రం బ్యాంకులు రుణాలు ఇవ్వడంలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వచ్చాక కౌలురైతులకు న్యాయం చేస్తామని చెప్పడం, అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం ప్రధాన రాజకీయ పార్టీలకు పరిపాటిగా మారిపోయింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు మూడు లక్షల మంది కౌలురైతులు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రెండు జిల్లాల్లో కౌలుకార్డుల జారీ మాత్రం లక్షా 52 వేలు మాత్రమే. ఏలూరు జిల్లాలో 65 వేలు, పశ్చిమలో 87 వేల కౌలుకార్డులు జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. కౌలుకార్డులు ఇచ్చినవారికైనా బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదు. ఈ ఏడాదికి సంబంధించి ఖరీఫ్ పూర్తయ్యి రబీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో మూడు నెలల్లో రబీ సీజన్ సైతం పూర్తికానుంది. ఇప్పటి వరకూ రెండు జిల్లాల్లో కౌలు రైతులకు అందించిన రుణాల లెక్కలు చూస్తే ముక్కున వేలేసుకోవాల్సిందే. పశ్చిమగోదావరి జిల్లాలో 24 వేల మంది కౌలురైతులకు ఇప్పటి వరకూ రూ.162 కోట్లు రుణం, పశ్చిమలో 20 వేల మందికి రూ.140 కోట్లు రుణాలు మాత్రమే అందించినట్లు లెక్కలు చెబుతున్నాయి. జిల్లా వ్యవసాయ రుణ ప్రణాళికలో జిల్లాకు రూ.ఎనిమిది వేల కోట్లు చొప్పున పంట రుణాలకు కేటాయించారు. 70 శాతం వ్యవసాయ సాగు చేస్తున్న కౌలురైతులకు అందించిన రుణం మాత్రం అందులో ఒక్కశాతం కూడా లేకపోవడం ఆశ్చర్యం కల్గిస్తోంది. బ్యాంకర్ల సమావేశంలో కౌలురైతులకు రుణాలివ్వాలి అంటూ మాట్లాడటం తప్ప అందుకోసం ప్రత్యేక కార్యాచరణ అనేది లేకుండాపోయింది. దీంతో బ్యాంకర్లు కౌలురైతులకు పంట రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఇచ్చినట్లు చెబుతున్న కొద్దిపాటి రుణాల్లో సైతం కౌలుకార్డుల ద్వారా అందిన రుణాలు పెద్దగా లేవనే చెప్పొచ్చు. రైతుమిత్ర గ్రూపుల ద్వారా ఇచ్చిన రుణాలనే కౌలురైతుల రుణాల జాబితాలో చూపిస్తున్న పరిస్థితి నెలకొంది.

అత్యధిక వడ్డీలతో అప్పుల సుడిగుండంలోకి..

కౌలురైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వకపోవడంతో ప్రయివేటు వడ్డీ వ్యాపారుల వద్ద అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేస్తున్న పరిస్థితి ఉంది. ప్రతియేటా ప్రకృతి వైపరీత్యాలకు పంటలు దెబ్బతినడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు తడిసిమోపెడవుతున్నాయి. అప్పులు తీర్చలేక కౌలురైతులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు సైతం సాగుతున్నాయి. పంటలు దెబ్బతిన్నప్పుడు ప్రభుత్వం అందించే సాయం సైతం కౌలురైతులకు అందడం లేదు. కౌలుకార్డు లేదనే కారణంతో పంట నష్టపరిహారం సైతం భూయజమాని జేబులోకే వెళ్లిపోతుంది. ఇ-క్రాప్‌లో భూయజమాని పేరు తప్ప కౌలురైతుల పేర్లు నమోదు చేయడం లేదు. ఒకవేళ వ్యవసాయ అధికారులు నమోదు చేసేందుకు ప్రయత్నించినా గ్రామాల్లో భూస్వాములు ఘర్షణలకు దిగుతున్నారు. ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో అధికారులు ఏమీ చేయాలని పరిస్థితి నెలకొంది. కౌలుచట్టంలో మార్పులు చేసి రైతులకు న్యాయం చేస్తామని కూటమి ప్రభుత్వం తెగ ఊదరగొట్టింది. అదిగో చట్టం చేసేస్తున్నాం.. ఇదిగో వచ్చేస్తుందంటూ గొప్పలు చెప్పారే తప్ప చట్టం మాత్రం చేయలేదు. కౌలురైతులకు పంట నష్టపరిహారం, బీమా, పంట రుణాలు ఏఒక్కటీ అందడం లేదు. పాలకులకు తెలిసినా పట్టించుకోని పరిస్థితి. కౌలురైతులకు పంటరుణాల మంజూరులో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వెంటనే రుణాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు. కౌలురైతులకు రూ.రెండు వేల కోట్లు పంటరుణాలు అందించాలని మంత్రి కొలుసు పార్థసారధి గతంలో పేర్కొన్నారు. అదీ అమలుకాని పరిస్థితి ఉంది.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలి

పిఎంఇజిపి కింద రుణాల మంజూరు

యూనిట్లు అన్ని గ్రౌండయ్యేలా చర్యలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ నాగరాణి అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలని ఆదేశించారు. సింగిల్‌విండో పోర్టల్‌లో సెప్టెంబర్ 13 నుండి డిసెంబర్ 26 వరకు పారిశ్రామికవేత్తల నుండి 129 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో 126 దరఖాస్తులను ఆమోదించినట్లు తెలిపారు. మిగిలిన దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత సమయంలో ఆమోదించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంఎస్‌ఎంఇ కింద ఐఐపిపి, ఐడిపి పథకాలకు సంబంధించి 50 క్లెయిమ్స్‌కు రూ.2.43 కోట్ల ప్రోత్సాహకాలను మంజూరు చేయగా, వాటిలో జనరల్ కేటగిరి కింద 32 క్లెయిమ్స్‌కు రూ.77.48 లక్షలు, ఒబిసి కేటగిరీలో 5 క్లెయిమ్స్‌కు రూ.5.26 లక్షలు, ఎస్‌సి కేటగిరీలో 12 క్లెయిమ్స్‌కు రూ.1.44 కోట్లు, ఎస్‌టి కేటగిరీలో ఒక క్లెయిమ్‌కు రూ.15.82 లక్షలు మంజూరు చేశారన్నారు. పిఎంఇజిపి పథకం ద్వారా రుణాల మంజూరుకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి 43 యూనిట్లు లక్ష్యమవ్వగా 211 దరఖాస్తులను స్వీకరించారని, వంద దరఖాస్తులను బ్యాంకులు ఆమోదించగా 53 ఇప్పటికే గ్రౌండింగ్ చేశారని, అన్నీ గ్రౌండ్ అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టాండప్ ఇండియా కింద ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు రుణం మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకులవారీగా వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అనువైన భూమిని గుర్తించాలని ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు కాబోతున్న పరిశ్రమలకు అన్నివిధాలా సహాయ సహకారాలను

మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

అందించాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పారిశ్రామికవేత్తలతో వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా సేఫ్టీ కమిటీ అధికారులను ఆదేశించారు. అధికారులంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఫైర్, పొల్యూషన్, గ్రౌండ్‌వాటర్, అన్ని శాఖల అధికారులు చాలా సీరియస్‌గా పని చేయాలన్నారు. జిల్లాలోని 47 పరిశ్రమలకు స్టాటిటరీ నోటీసులు ఇచ్చి, వాటికి సంబంధించిన రిపోర్టులను అందించాలన్నారు. జిల్లాలో ఎంఎస్‌ఎంఇలు సర్వే షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. యలమంచిలి మండలం మేడపాడు వద్ద కోకోనట్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులకు సహాయం అందించాలని పరిశ్రమల శాఖ అధికారులకు సూచించారు. నానాటికి పెరిగిపోతున్న చెత్త కారణంగా డంపింగ్ సమస్య తీవ్రంగా ఉందని, సమస్యను అధిగమించేందుకు చెత్త ద్వారా ఇతర ఉత్పత్తులను తయారుచేసే పారిశ్రామికవేత్తలను సమీకరించి సమావేశపరచాలని సూచించారు. ఈ సమావేశంలో డిఐఇపిసి మెంబర్ కన్వీనర్, జిల్లా పరిశ్రమల శాఖాధికారి యు.మంగపతిరావు, జిఎస్‌టిఒ గంగాధర్‌రావు, ఎపి ఎస్‌ఎఫ్‌సి కె.స్వరూపరాణి, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా కార్మిక శాఖాధికారి డాక్టర్ ఎ.లక్ష్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ కె.వెంకటేశ్వరరావు, ఎంవిఐ నరసింహారావు, అసోసియేషన్ సభ్యులు కె.సత్యనారాయణరాజు, ఇ.రామచంద్రన్ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండి శాస్త్రీయ అవగాహన అవసరం

పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి

ఘనంగా ప్రారంభమైన భీమవరం బాలోత్సవం

ప్రదర్శనలిస్తున్న విద్యార్థినులు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

విద్యార్థి దశ నుండే శాస్త్రీయతపై అవగాహన పెంచుకోవడంతోపాటు, ప్రతిఒక్కరూ దేశభక్తి భావన కల్గి ఉండేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చూడాలని ఉభయగోదావరి జిల్లాల పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి అన్నారు. స్థానిక చింతలపాటి బాపిరాజు మెమోరియల్ హైస్కూల్లో బాలోత్సవం రెండో పిల్లల సంబరాలు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బాలోత్సవం కమిటీ అధ్యక్షులు ఇందుకూరి ప్రసాద్‌రాజు అధ్యక్షతన జరిగిన సభలో తొలుత పలువురు వక్తలు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సభలో ఎంఎల్‌సి గోపీమూర్తి మాట్లాడుతూ బాలోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడమే కాకుండా మన సంస్కృతీ సంప్రదాయాల విలువలు విద్యార్థులకు అవగాహన పరుస్తాయన్నారు. బాలోత్సవంతో పాఠశాల ప్రాంగణమంతా ఎంతో ఆహ్లాదకరంగా ఉందన్నారు. పలు పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఎవరి రంగంలో వాళ్లు రాణించి మంచి బహుమతులు గెలుపొంది స్కూలుకు, ఉపాధ్యాయులకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

హాజరైన విద్యార్థులు

అమరావతి బాలోత్సవం ముఖ్య నిర్వాహకులు స్వరూపరాణి మాట్లాడుతూ బాల, బాలికల్లో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ బాలోత్సవాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రరెడ్డి, డిఎన్‌ఆర్ కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షులు పాండురంగరాజు, జాయింట్ సెక్రటరీ కె.రామకృష్ణంరాజు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో పిల్లలు, పెద్దలు సెల్‌ఫోన్‌కు బానిసలవుతున్నారని, ఈ తరుణంలో బాలోత్సవం వంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా దాన్ని నుంచి మళ్లించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. బాలోత్సవంలో పాల్గొనడంతో విద్యార్థుల్లో నూతనోత్సాహం ఏర్పడి క్రీడలు, సాంస్కృతిక కళలపై ఉత్సాహం చూపుతారన్నారు. నిర్వాహక కమిటీ

మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపీమూర్తి

నేతలు సిహెచ్.పట్టాభిరామయ్య, గాతల జేమ్స్, జి.ధనుష్ తదితరులు మాట్లాడుతూ బాలోత్సవాల ద్వారా పిల్లల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు భరతనాట్యం, కూచిపూడి నృత్యంతోపాటు పలు రకాల ఆట పాటలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు గురదాసు రఫాయేలు, అల్లూరి శ్రీదేవి, యుటిఎఫ్, జెవివి, ప్రజానాట్య మండలి నేతలు బి.చైతన్య ప్రసాద్, పి.శ్రీనివాసరాజు, మల్లుల శ్రీనివాస్, వివిఎన్.వేణుగోపాల్, గోపాలశర్మ, ఎస్‌కె.వలీ, స్వచ్ఛంద సేవా సంస్థలు మానవత, శ్రీ విజ్ఞానవేదిక, మంతెన రామలింగరాజు, కాంతమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నియంతృత్వం.. నిలువుపాతర..!

ఉమ్మడి జిల్లాలో మారిన రాజకీయ ముఖచిత్రం

సంచలన రాజకీయ పరిణామాలకు వేదికైన 2024

కూటమి విజయకేతనం..పత్తా లేని వైసిపి

ఉద్యమాల దిక్సూచిగా సిపిఎం

రాజకీయ చదరంగంలో ఎవరు ఏ ఎత్తుకు విజేతలవుతారో.. స్వయంకృతాపరాధంతో పరాజితులవుతారో అంచనా వేయడం కష్టం. ఈ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికలు దీన్ని మరోసారి రుజువు చేశాయి. రాజకీయంగా ఎన్నో సంచలనాలకు, పెనుమార్పులకు 2024వ సంవత్సరం వేదికైందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. రాష్ట్రంలో అధికారం చేతులు మారడమే కాక విజేతలు సాధించిన మెజార్టీలు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. సంక్షేమం ఒక్కటే సరిపోదు అభివృద్ధి అవసరమని చెబుతూనే, ఒక చేత్తో డబ్బులిచ్చి మరో చేత్తో భారాలు మోపితే ఇంటికి సాగనంపడం ఖాయమని ఈ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయి. దీంతోపాటు పలు రాజకీయ పరిణామాలు ఈ కాలంలో తెరపైకొచ్చాయి.

టిడిపి, జనసేన కూటమి ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో విజయబావుటా ఎగరేసింది. ఎన్నికలకు మూడు నెలల ముందు వరకూ పొత్తులు, సీట్ల సర్దుబాటు సమస్యలతో సతమతమైన ఇరుపక్షాలు సమన్వయంతో ముందుకు సాగడమే కాకుండా ఓటు బ్యాంకు చీలిపోకుండా జాగ్రత్త పడటంలో కూటమి నేతలు సఫలీకృతులయ్యారనేది ఫలితాలు చెప్పకనే చెబుతున్నాయి. దెందులూరు, పోలవరం వంటి సీట్లపై చివరి వరకూ సస్పెన్స్ కొనసాగినా ముందుగా నిర్ణయించిన అభ్యర్థులనే బరిలోకి దించడం, విజేతలు కావడం అందరికీ తెలిసిందే. ఇక వైసిపి 15 సీట్లలోనూ పరాజయం కావడమేకాక, మంత్రులపైనా టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొంది సంచలనం సృష్టించారు. జనానికి సంక్షేమ పథకాల పేరుతో డబ్బులిస్తున్నాంగా అని నియంతృత్వ పోకడలతో పాలన సాగిస్తే తరిమికొడతామని జిల్లా ప్రజలు తమ ఓటుతో చెప్పకనే చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు, చెత్త పన్ను, ధరలు, ఇతర భారాలు వంటివన్నీ సాధారణ ప్రభావం చూపినా జిల్లాలో రోడ్ల అధ్వానం, ఎంఎల్‌ఎలు స్థానిక సమస్యలను పట్టించుకోకపోవడం, కొన్ని నియోజకవర్గాల్లో ఏ పని జరగాలన్నా ఎంఎల్‌ఎ అనుచరులు నిర్ణయించిన సొమ్ము చెల్లించాల్సి రావడం, ప్రజల గోడు వినే నాథుడు లేకపోవడం వెరసి ప్రజల్లో అసంతృప్తి చాపకింద నీరులా పేరుకుపోయింది. అదే సమయంలో అభివృద్ధి పనులకు సంబంధించి ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణం ప్రకటనలకే పరిమితం కావడంతోపాటు పథకాల్లో కోత కూడా జగన్ సర్కారుకు జిల్లా తీరని నష్టం కల్గించిందనే చెప్పొచ్చు.

ఏలూరు జిల్లాలో పరిశీలిస్తే ఏలూరు ఎంపీ, నూజివీడు, చింతలపూడిల్లో టిడిపి కొత్త అభ్యర్థులను బరిలోకి దింపడం, ఉంగుటూరు, పోలవరం జనసేనకు కేటాయించడంతో కొంత వ్యతిరేకత ప్రస్ఫుటంగా కన్పించింది. అయినప్పటికీ చంద్రబాబు నిరంతర జోక్యం, ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవడమే కీలకమని ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఉత్తేజపర్చి ముందుకు నడిపించడం కూటమికి కలిసొచ్చిందనే చెప్పాలి. ఇదే క్రమంలో ఎంపీ అభ్యర్థి సైతం నూజివీడు, ఉంగుటూరు, పోలవరం నియోజకవర్గాల్లో నెలకొన్న అసంతృప్త నేతలను బుజ్జగించి దారికి తేవడంతో కష్టంగా చెప్పిన పోలవరం నియోజకవర్గంలో సైతం జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు గెలుపు సాధ్యమైంది.

ఇక పశ్చిమగోదావరి జిల్లాలో ఎంపీ స్థానం బిజెపికి కేటాయించినా అభ్యర్థి విషయంలో కొంత వ్యతిరేక చర్చ సాగింది. భూపతిరాజు శ్రీనివాసవర్మను బిజెపి అభ్యర్థిగా ప్రకటించినా కొంతమంది కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థులు దాన్ని వ్యతిరేకించడం, అప్పటి సిట్టింగ్ ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు ఎలాగైనా ఎంపీగా పోటీ చేసేందుకు ప్రయత్నించడంతో కొంత సందిగ్ధత ఏర్పడింది. చివరి నిమిషంలో ఉండి ఎంఎల్‌ఎ అభ్యర్థి మంతెన రామరాజును పక్కనపెట్టి రఘురామకృష్ణంరాజును ఎంఎల్‌ఎ అభ్యర్థిగా బరిలోకి దింపడంతో కూటమి ఈ జిల్లాలోనూ పరిస్థితిని చక్కబర్చుకుంది. అయితే ఉండి నియోజకవర్గంలో బలమైన అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ ఎంఎల్‌ఎ శివ తొలుత హడావుడీ చేసినా ఓట్ల సాధనలో మాత్రం విఫలమయ్యారు.

రెండు జిల్లాల్లోనూ వైసిపి తరపున జగన్ మినహా ఇతరులెవరూ పైనుంచి ప్రచారానికి రాకపోవడం, అప్పటికే ఆయా నియోజకవర్గాల్లో చాపకింద నీరులా ఉన్న ఆధిపత్యపోరు, అసంతృప్తవాదులను బుజ్జగించే నాథుడే కరువవ్వడంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు తయారైంది. దీనికితోడు ప్రచారంలో సంక్షేమ పథకాల గురించి తప్ప స్థానిక అంశాలు, సమస్యలపై నోరు మెదపలేకపోవడంతో జనంలో అసంతృప్తిని మరింత పెంచింది. ఒకదశలో వైసిపి అభ్యర్థులే అంతర్మథనంలో పడి ప్రచారాన్ని సైతం ముందుగానే ముగించి మంతనాలకే పరిమితమయ్యారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. పోలవరం నియోజకవర్గం మినహా అన్నింటా తిరుగులేని ఆధిక్యతతో కూటమి అభ్యర్థులు విజయబావుటా ఎగురవేయడం ప్రజావ్యతిరేకతకు నిదర్శనం.

ఇదే సమయంలో ఇండియా వేదిక సైతం జిల్లాలోని అన్ని స్థానాల్లో పోటీ చేసింది. జిల్లా కేంద్రమైన ఏలూరు మినహా మిగిలిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే బరిలోకి దిగారు. అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను, వాటికి ప్రత్యామ్నాయం తాము తీసుకొచ్చే విధానాలను ప్రచారంలో జనం దృష్టికి తీసుకెళ్లేందుకు ఇండియా వేదిక అభ్యర్థులు గట్టి ప్రయత్నం చేశారు.

సత్తా చాటిన పిడిఎఫ్.. ★★★

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికలు ఇటీవల జరిగాయి. గత సంవత్సరం 15న ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. పిడిఎఫ్ తరపున యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి బరిలోకి దిగగా ప్రత్యర్థిగా గంధం నారాయణరావు బరిలోకి దిగారు. గతంలో షేక్ సాబ్జీ వలె గోపీమూర్తి సైతం తొలి ప్రాధాన్యతా ఓట్లతోనే విజయదుందుభి మోగించి పిడిఎఫ్ సత్తా చాటారు.

పోరుబాటలో ఉద్యమాల రథసారధి సిపిఎం. ★★★

ఈ కాలంలో జిల్లాలో సీట్లు, ఓట్లుతో నిమిత్తం లేకుండా ప్రజా సమస్యలపై పోరాటాలే ఊపిరిగా ఉద్యమాల రథసారధి సిపిఎం జిల్లాలో ముందుకు సాగింది. ఇండియా వేదికలో సర్దుబాట్ల రీత్యా రెండు జిల్లాల్లో సాధారణ ఎన్నికల్లో పోటీలో లేకపోయినా ఇండియా వేదిక అభ్యర్థుల తరపున ప్రచారంలో తనదైన శైలిలో ముందుంది. ఇక ఏజెన్సీలో భూపోరాటాలు, ఎర్రకాల్వ మిగులు భూముల పోరాటం, దెందులూరు మండలం దోసపాడు తదితర ప్రాంతాల్లో అసైన్డ్ భూముల పోరాటం, పరిశ్రమల్లో ప్రమాదాల సందర్భంగా కార్మికుల తరపున నిలబడి పరిహారం కోసం పోరు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలపై సాగే పోరాటాలకు నిరంతరం అండగా ఉండడమే కాకుండా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొని ఉద్యమాల దిక్సూచిగా నిలిచింది.

పదవుల జోరు.. నేతల్లో హుషారు.. ★★★

సాధారణ ఎన్నికల అనంతరం నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కగా, పశ్చిమ నుంచి పాలకొల్లు ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు, ఏలూరు జిల్లా నుంచి నూజివీడు ఎంఎల్‌ఎ కొలుసు పార్థసారధి మంత్రి పదవులు చేపట్టారు. ఇక నామినేటెడ్ పదవుల విషయానికొస్తే బొరగం శ్రీనివాస్ ఎపి ట్రైకార్ ఛైర్మన్‌గా, రెడ్డి అప్పలనాయుడు ఎపిఎస్ ఆర్‌టిసి విజయవాడ రీజనల్ బోర్డు ఛైర్మన్‌గా, పీతల సుజాత ఎపి వినియోగదారుల ప్రొటెక్షన్ సెల్ ఛైర్మన్‌గా, మంతెన రామరాజు ఎపిఐఐసి ఛైర్మన్‌గా, వేగేశ్న కనకరాజు సూరి క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా, కొత్తపల్లి సుబ్బారాయుడు కాపు కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవులు దక్కించుకున్నారు. మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుగా క్యాబినెట్ ర్యాంకుతో మహ్మద్ షరీఫ్ పదవి దక్కించుకోగా ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నిక కావడంతోపాటు క్యాబినెట్ హోదా దక్కించుకున్నారు. ఇక విప్‌లుగా బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీను పదవులు దక్కించుకోగా, ఎపి పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్‌గా భీమవరం ఎంఎల్‌ఎ పి.అంజిబాబు ఎన్నికయ్యారు.

మొత్తంగా 2024 జిల్లా రాజకీయ ముఖచిత్రంలో పెనుమార్పులకు వేదికైందనడంలో ఎటువంటి సందేహమూ లేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

- డెస్క్

అమిత్‌షా వ్యాఖ్యలపై 30న వామపక్షాల నిరసన

ప్రజాశక్తి - భీమవరం

పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను ఎగతాళి చేస్తూ మాట్లాడిన అమిత్‌షా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఈ నెల 30న తలపెట్టిన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, ఫార్వర్డ్‌బ్లాక్ నాయకులు లంక కృష్ణమూర్తి, న్యూడెమోక్రసీ నాయకులు మామిడి దాలయ్య, ఎంసిపిఐ (యు) నాయకులు రొంగల సత్యనారాయణ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ పథకం ప్రకారం మనుధర్మ శాస్త్రం అమలుకు రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా ఈ నెల 30న భీమవరం ప్రకాశం చౌక్‌లో జరిగే నిరసన కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని పిలుపునిచ్చారు.

నాయకర్‌చే కొత్త బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం డిపో నుండి హైదరాబాద్, మచిలీపట్నానికి నూతన అల్ట్రా డీలక్స్ బస్సులను విప్, ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకర్ స్వయంగా బస్సు నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిసి బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నరసాపురం డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్‌టిసి నిర్వీర్యమైందన్నారు. కొత్త బస్సులు కొనుగోలు చేయకుం ఛార్జీలు పెంచి ప్రజల సొమ్మును దోచుకున్నారన్నారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను తీసుకొస్తామన్నారు. డిపో నుంచి దూర ప్రాంతాలకు ఎక్కువ సర్వీసులు నడిపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మేకల సతీష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపు పాపం జగన్‌దే

తోట సీతారామలక్ష్మి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

గత వైసిపి ప్రభుత్వ అవినీతి పాలనలో విద్యుత్ ఛార్జీలను అనేకసార్లు పెంచిన పాపం జగన్‌దే అని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. విద్యుత్ ఛార్జీలను పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై భారం మోపిన జగన్ ఇప్పుడు విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనలకు పిలుపు ఇవ్వడం శోచనీయమన్నారు. జగన్ పాలనలో 13 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని విమర్శించారు. వైసిపి నాయకుల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఆ ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

లేహం ఫుడ్స్‌ను ముట్టడిస్తాం

తణుకు రూరల్:రాజకీయ నాయకులు, అధికారులు అండదండలతోనే లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ మనుగడ సాగిస్తున్నదని గోసేవ సమితి నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. ఫుడ్ ప్రొడక్ట్స్ ఎదురుగా నిర్వహిస్తున్న నిరసన దీక్ష శిబిరం వద్ద శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పరిశ్రమ ద్వారా భూమి, నీరు, గాలి కలుషితమవుతున్నాయని, వీటిని కాపాడుకోవడానికి ఎంతవరకైనా పోరాడతామని అన్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మరో రెండు రోజుల్లో పరిశ్రమను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిరి రాజేష్‌కుమార్, జల్లూరు జగదీష్, కోట నాగేశ్వరరావు, కోట స్వామీజీ, రాజేంద్ర పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఆచంట:అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌ఎ పితాని తనయుడు పితాని వెంకట్ అన్నారు. శనివారం ఆచంట గ్రామ పంచాయతీ వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇంటి నిర్మాణం కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కొత్త సంవత్సరంలో సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి ప్రణాళికలు రచించారన్నారు. గతంలో పక్షపాతంతో అర్హత కలిగిన వారికి సంక్షేమ పథకాలు అందకుండా అప్రజాస్వామికంగా అనేక మందిని ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం పేదవారి సమస్యలను పరిష్కరించేందుకు, జగనన్నకాలనీలలో కూడా రహదారుల నిర్మాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. పెనుగొండ గ్రామంలోని కోడిఫుంటలువారిపాలెంలో కోటి రూపాయలతో సిసి రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కేతా మీరయ్య, జెడిపిటిసి సురేష్‌బాబు, సిద్ధాంత వాటర్ డిస్ట్రిబ్యూషన్ ఛైర్మన్ తమ్మినీడి ప్రసాద్, బీరా నరసింహమూర్తి, బాలాజీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మార్టేరు-పాలకొల్లు రోడ్డు విస్తరణ పనులు

పెనుమంట్ర:ఎన్నాళ్లగానో ప్రజలు ఎదురుచూస్తున్న మార్టేరు నుంచి పాలకొల్లు రహదారి వెడల్పు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. మార్టేరులో పాత వంతెన నుంచి కనక దుర్గమ్మగుడి వరకూ ఇటీవల 700 మీటర్లు మేర సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి కాగా, అక్కడ నుంచి పాలకొల్లు లారీ స్టాండ్ వరకూ రోడ్డు వెడల్పు పనులు చేస్తున్నట్లు భీమవరం డివిజన్ ఆర్‌అండ్‌బి ఎఇ తెలిపారు. సుమారు 9 కిలో మీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున వాహనాలు నెమ్మదిగా రాకపోకలు సాగించి, పనులకు సహకరించాలని కోరారు.

మన్మోహన్‌సింగ్‌కు నివాళి

పాలకొల్లు:పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ ఆధ్వర్యంలో నేతలు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి గాను ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్మోహన్‌సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారన్నారు. అనంతరం మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కొరగింజల హరికిరణ్, కొలుకులూరి అర్జునరావు, బోనం వెంకట్రావు, షేక్ మహబూబా బాషా, వర్ధనపు కాసు, మడగల గోపాలరావు, కె.ప్రభుదాస్ పాల్గొన్నారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

నరసాపురం:పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని అధికారులను మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య ఆదేశించారు. శనివారం తెల్లవారు జామున స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. స్థానికుల నుండి సమస్యలను అడిగి తెలుసుకుని, డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో రోడ్లు శుభ్రం చేయడం, రహదారులు, అంతర్గత రహదారుల వెంట ముళ్ల పొదలు, పిచ్చిమొక్కలు తొలగించడం, మురుగు కాల్వల నీరు సాఫీగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మార్కెట్, బస్టాండ్ వంటి ప్రజాస్థలాలను శుభ్రం చేయాలన్నారు.ఔ

ఉండి ప్రెస్‌క్లబ్ కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

ఉండి: విలేకరుల సమస్యలు పరిష్కరించడానికి, హక్కుల సాధనకు ఉండి ప్రెస్‌క్లబ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తోందని క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు దుండి కష్ణమోహన్, చిట్టూరి జోషి అన్నారు. శనివారం సాయంత్రం ఉండి ప్రెస్‌క్లబ్ సమావేశం మార్కెట్ యార్డు లో గెద్ద అప్పారావు అధ్యక్షతన జరిగింది. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుండి కృష్ణమోహన్, కార్యదర్శిగా చిట్టూరి జోషి, కోశాధికారిగా బొండాడ సత్యనారాయణమూర్తి తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గెద్ద అప్పారావు, చాలంటి రత్నరాజు చోడవరపు బంగారావు, శేషాపు మణికంఠ పాల్గొన్నారు.

విజయభాస్కర్‌కు పురస్కారం

ఆకివీడు:తెలుగు భాష మనుగడకు, పరిరక్షణకు, వికాసానికి అవిశ్రాంతంగా కృషిచేసే వారికి తెలుగు భాష రచయితల సమైక్య ఏటా ఇచ్చే తెలుగు భాషా పరిరక్షక జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని ఆకివీడుకు చెందిన డాక్టర్ పెంకి విజయ కుమార్ అందుకున్నారు. 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు విజయవాడలోని కెబిఎన్ కళాశాలలో ఈనెల 28, 29 తేదీల్లో జరుగుతున్న సందర్భంగా విజయకుమార్ శనివారం ఈ పురస్కారం అందుకున్నారు. ఈ రచయితల సమైక్య గౌరవాధ్యక్షులు ప్రముఖ సాహితీవేత్త యార్లగడ్డ లక్ష్మీ పసాద్ ఈ పురస్కారాన్ని అందజేశారు.

ముగ్గురు పిల్లలకు వీల్‌ఛైర్స్ అందజేత

ప్రజాశక్తి - నరసాపురం

ఉన్నత న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నవంబర్‌లో నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి స్థానిక పీచుపాలెం రోడ్డులోని కళ్యాణి రూరల్ రిహబిలిటేషన్, ఎడ్యుకేషనల్ సొసైటీని ఇటీవల తనిఖీచేశారు. ఆ సమయంలో రోటరీ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు 18 వేలు విలువ చేసే మూడు వీల్ ఛైర్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం కళ్యాణి గ్రామీణ మనోవికాస కేంద్రంలోని నాగసాయి, హేమంత్, సంతోష్ కుమార్‌కు సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు చేతుల మీదుగా విద్యార్థుల తల్లిదండ్రులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాయల్ క్లబ్ డైరెక్టర్, న్యాయవాది వైడి ఫణికర్, కార్యదర్శి పి.గణేశ్వరారావు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 18 మందికి ఉద్యోగాలు

ఆకివీడు : మండలంలోని దుంపగడప వివి.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన ఉద్యోగ మేళాలో 18 మంది నిరుద్యోగులను ఉద్యోగాలకు పలు కంపెనీలు ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.సుజాత తెలిపారు. ఈ మేళాలో కళాశాల నుండి 30 మంది నిరుద్యోగులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.ఆనంద్ కుమార్, స్కిల్ హబ్ సమన్వయకర్త జిడి.శ్రీనివాస్ కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ట్రావెల్స్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

తణుకు రూరల్:ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన 16వ నంబర్ జాతీయ రహదారిపై దువ్వ వద్ద శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెం గ్రామానికి చెందిన మిరియాల అశోక్ కుమార్ (21) మోటార్ సైకిల్‌పై తణుకు వైపు వస్తున్న క్రమంలో ప్రయివేటు ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో అశోక్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. తణుకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

గడబిడ.. గగుర్పాటు..!

ఇటీవల చర్చనీయాంశమైన వినూత్న, అనూహ్య ఘటనలు జిల్లావాసులను గడబిడతోపాటు గగుర్పాటుకు గురిచేశాయి. జెడ్‌పి ప్రత్యేక సమావేశం, సాధారణ సమావేశం మంత్రులు, ఎంఎల్‌ఎల హాజరు లేక చప్పగా సాగగా వైసిపి జెడ్‌పిటిసిల తీరు చర్చనీయాంశమైంది. ఇక డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసులో వెలుగు చూసిన అంశాలు అందరినీ గగుర్పాటుకు గురి చేశాయి. ఓ పక్క మతం, కులం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతూ మనుషులను విడదీస్తున్న ప్రస్తుత కాలంలో ఆస్తుల కోసం ఇటువంటి అఘాయిత్యాలకు కారణం పాలకుల విధానాల ఫలితమేననే వ్యాఖ్యానాలు విన్పిస్తున్నాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక టిడిపి గూటికి జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ చేరిన సంగతి అందరికీ తెలిసిందే. నాటి నుంచి ఆమెను ఎలాగైనా పదవి నుంచి తప్పించాలని వైసిపి జెడ్‌పిటిసిలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో అధికారులు సైతం వివిధ కారణాలతో ఆ సమావేశ నిర్వహణను వాయిదా వేసుకుంటూ వచ్చారు. ఎట్టకేలకు ఇటీవల జెడ్‌పి ప్రత్యేక సమావేశం నిర్వహించగా వైసిపి జెడ్‌పిటిసిలు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం ఒకటైతే, పద్మశ్రీని ఛైర్‌పర్సన్‌గా తప్పించాలనే మాట్లాడారు తప్ప దానికి కారణాలపై స్పష్టంగా చర్చించలేకపోయారనే విమర్శలు విన్పిస్తున్నాయి. చివరకు అధికారులు స్థానిక సంస్థల నిబంధనల ప్రకారం నాలుగేళ్ల వరకూ అభిశంసన తీర్మానం పెట్టడానికి సాధ్యం కాదని తేల్చిచెప్పడంతో సమావేశం ముగిసింది. తర్వాత జరిగిన సాధారణ సమావేశానికి వైసిపి సభ్యులు తొలుత ముఖం చాటేయడం, తర్వాత కొంతమంది హాజరైనా సమస్యలపై చర్చించకపోవడం గమనార్హం. మొత్తానికి జెడ్‌పి ప్రత్యేక, సాధారణ సమావేశాలు గడబిడకు వేదికయ్యాయి తప్ప సమస్యల చర్చకు నోచుకోలేదని జనం పెదవి విరుస్తున్నారు.

డెడ్‌బాడీ డోర్ డెలివరీ కేసులో ప్రధాన నిందితుడు తిరుమాని శ్రీధర్‌వర్మ నేరచరిత్ర అందరినీ విస్మయపరుస్తోంది. ఇద్దరు మహిళలను ప్రేమ పేరుతో పెళ్లి చేసుకోవడమే కాక మరో వివాహితతో సహజీవనం చేయడం బట్టి అతడు ఎంత మోసగాడో స్పష్టమవుతోంది. అదే సమయంలో రెండో భార్య రేవతి తల్లిదండ్రుల, ఆమె అక్క ఆస్తిని కాజేయాలని పన్నాగం పన్నడం, దానికి రేవతిని సైతం కుట్రలో భాగస్వామిగా చేయడం దిగజారుతున్న మానవ విలువలు, కుటుంబ సంబంధాలకు నిలువుటద్దంగా ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అదే సమయంలో అమాయకుడైన బర్రె పర్లయ్యను పని ఇప్పిస్తానని తీసుకెళ్లి కిరాతకంగా హత్య చేయడంపై అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా ఈ వ్యవహారంలో ఆర్థిక అంశంతోపాటు విలాసాలకు ఎంతకైనా తెగిస్తున్నారనేది స్పష్టమవుతోంది. దీనికి ప్రధాన కారణం పాలకుల విధానాల ఫలితంగా పెరిగిన ఉరుకులు పరుగుల జీవితాలతో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడమేనని పలువురు అంటున్నారు. కులం, మతం పేరిట విద్వేషాలు ఆపి, ఆ ఆలోచనలు జనాల్లోకి ఎక్కించే ప్రయత్నాలు ఆపి, చిన్ననాటి నుంచి మానవత, నైతిక విలువలు పెంపొందించే అంశాలు, విధానాలు తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

- వి.ఎస్.ఎస్.వి.ప్రసాద్

పాస్‌పోర్టు పడిపోయినది

చినమల్లం గ్రామ కాపరుస్తులు పెనుగొండ మండలం కుడిపూడి గోపాలకృష్ణమూర్తి తండ్రి సత్యనారాయణ అను నేను నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. చిన్నమల్లం నుండి పెనుగొండ వస్తుండగా దారిలో పడిపోయింది. నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ : S9272820 గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కుడిపూడి గోపాలకృష్ణమూర్తి,
తండ్రి : సత్యనారాయణ, డోర్ నెంబర్ :1-45,
కట్టాలమ్మ చెరువు, చినమల్లం
పెనుగొండ మండలం, ప.గో.జిల్లా
సెల్ : 9676465682

మాధవనాయుడుకు కొవ్వలి పరామర్శ

ప్రజాశక్తి - నరసాపురం

ప్రతాప్‌నాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామ్మోహన్‌నాయుడు

మాజీ ఎంఎల్‌ఎ బండారు మాధవనాయుడును టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజా రామ్మోహన్‌నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల, మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య పరామర్శించారు. మాధవనాయుడు తండ్రి బండారు ప్రతాప్‌నాయుడు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాధవనాయుడును సరిపల్లిలోని ఆయన నివాసంలో శనివారం పరామర్శించిన రామ్మోహన్ నాయుడు తొలుత ప్రతాప్‌నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర్‌నాయుడు, పసుపులేటి సాయి, మల్లాడి మూర్తి, గునిశెట్టి రామకృష్ణ, గుగ్గిలపు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు ఉపసంహరించాలని నిరసన

ప్రజాశక్తి - పోడూరు

పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణం రద్దు చేయాలని సిపిఎం మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గుమ్మలూరులోని బిసి కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. అనంతరం విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నిరసనను పట్టించుకోకుండా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతలు పిల్లి ప్రసాద్, రాపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

నియోజకవర్గానికి చెందిన పలువురికి సిఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.2,00,029, రూ.1,02,000, రూ.40,000 చెక్కులను ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన కార్యాలయం వద్ద శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

కాళ్ల:దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ అధినేత దాట్ల వెంకట రామరాజు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కాళ్లకూరు గ్రామానికి చెందిన బొర్రా చలపతిరావు (60) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. చలపతిరావు కుటుంబాన్ని దాట్ల వెంకట రామరాజు శనివారం పరామర్శించి ట్రస్ట్ నుంచి ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం, రెండు బస్తాల బియ్యం, 500 లీటర్ల ఆరో వాటర్ అందజేశారు. కార్యక్రమంలో నాగరాజు, బి.శ్రీధర్‌రావు, ఆదిశంకరం పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో కునాల్ ఆగ్రో ప్రొడక్ట్స్

ఉండి:ఆక్వా రైతుల అభివృద్ధికి నాణ్యమైన కునాల్ ఆగ్రో ప్రొడక్ట్స్ తక్కువ ధరకు అందుబాటులో ఉంచినట్లు సంస్థ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కొమ్మన చిరంజీవి, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఆక్వా రైతు సాగిరాజు సాంబశివరాజు అన్నారు. ఉండి, గణపవరం రాష్ట్రీయ రహదారిని ఆనుకొని ఉన్న పాత సీతారామ థియేటర్ గొడౌన్‌లో కునాల్ ఆగ్రో ప్రొడక్ట్ ఉత్పత్తులు, మేతల గొడౌను శనివారం వారు ప్రారంభించారు. అనంతరం ప్రొడక్ట్ తొలి బ్యాగ్‌ను వెలివర్రు కు చెందిన ఆక్వా రైతు ముదునూరి భాస్కర్ రాజుకు వారు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో వేగేశ్న మహేష్‌రాజు, దిలీప్ కుమార్ రాజు, ముదునూరి రామ కొండరాజు, ముదునూరి భాస్కర్ రాజు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - నరసాపురం

అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్‌కు గ్రామ సర్పంచి సంది సుజాత వినతిపత్రం అందజేశారు. శనివారం మల్లవరంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై సదస్సు దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం భూ సమస్యలు, ఆన్లైన్, సరిహద్దు, సర్వే తదితర వాటిని పరిష్కరించేందుకు సదస్సులు వినియోగించుకోవాలని డిటి తెలిపారు. కార్యక్రమంలో సంది నర్సింహారావు, సి.మాణిక్యాలరావు, వెంకటేశ్వరరావు, మేరీరత్నం పాల్గొన్నారు.

తణుకు రూరల్ : ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు ద్వారా రైతులు తమ భూ వివాదాలు పరిష్కరించుకోవచ్చని తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ ఖతీబ్ కౌసర్ బను అన్నారు. శనివారం తణుకు మండలం దువ్వలో గ్రామకచేరీ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సదస్సులో 32 అర్జీలు స్వీకరించినట్లు తహశీల్దార్ అశోక్‌వర్మ తెలిపారు.

మొగల్తూరు : రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు వీలుంటుందని తహశీల్దార్ రాజకిషోర్ అన్నారు. మండలంలోని కాళీపట్నం తూర్పు, కాళీపట్నం పడమరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడారు.

త్వరలో మహిళలకు ఉచిత బస్ సర్వీసులు : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - పెనుమంట్ర

త్వరలోనే మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2000 బస్సులను కొనుగోలు చేస్తున్నారని ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని పెనుమంట్ర, పొలమూరు, మాముడూరు గ్రామాల్లో ప్రజా దర్బార్‌లో భాగంగా ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసే 96 పథకాలను రద్దు చేసి, జగన్మోహన్ రెడ్డి కేంద్రం నిధులను సొంత పథకాలకు మళ్లించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని తెలిపారు. గత ఐదేళ్లలో తట్ట మట్టి కూడా వేయని వైసిపి ప్రభుత్వం పొలమూరు పంచాయతీ దోపిడీ జరిగిందని జనసేన నాయకులు ఫిర్యాదులు చేస్తున్నారని, వాటిని త్వరలోనే నిగ్గు తేలుస్తామనిత ఎలిపారు. ఇక్కడ సర్పంచి అమాయకుడని బొమ్మగా వాడుకుంటున్నారని దీనిపై ప్రత్యేక నిఘా పెట్టామని అన్నారు. పొలమూరు అంబేద్కర్ సెంటర్ నుంచి పొలమూరు గరువు వరకూ సిమెంట్ రోడ్డు నిర్మిస్తామన్నారు. మండలంలోని ఎస్ఇపర్రు నుండి మాముడూరు వరకూ ఉన్న గోస్తని నది కారణంగా పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయని, దీన్ని పరిష్కరించాలంటే బైపాస్ ఒక్కటే మార్గమని తెలిపారు. డెల్టా ఆధునికీకరణ పనుల్లో కాలువ తవ్వకాలు నిర్వహించి శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం వినికిడి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థికి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.4 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ వెలగల బులిరామిరెడ్డి, సర్పంచి కాకర్ రాజేశ్వరరావు, ఎంపిటిసి పిచ్చెట్టి నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఆచంటలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలి

పితాని వెంకట్‌కు సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి - ఆచంట

మారుమూల పల్లెల సంగతి అటు ఉంచితే కనీసం మండల కేంద్రంలోనూ డంపింగ్ యార్డు లేక ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి పి.మోహన్‌రావు అన్నారు. శనివారం ఆచంట పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆచంటలోని ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్‌కు సిపిఎం నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్లే గ్రామీణ ప్రాంతాల్లో 30 శాతం మంది ప్రజలు అనేక అంటువ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో దోమలు విజృంభిస్తున్నాయని తెలిపారు. రోడ్ల పక్కన చెత్త వేయడంతో ఆ చెత్తకు నిప్పు పెట్టడం వల్ల ఇటు వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. శుక్రవారం మార్కెట్లో షెడ్లు శిథిలావ్యవస్థకు చేరాయని, దీంతో వ్యాపారులతో పాటు వినియోగదారులు కూడా అనేక ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. హరిజనపేటలో ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులతో డ్రెయినేజీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు, బాలంవారిపాలెం వద్ద విద్యార్థుల సౌకర్యార్థం తాత్కాలిక బస్టాండ్ నిర్మించాలని, అలాగే ఆచంటలో మౌలిక సదుపాయాలతో శాశ్వత బస్టాండ్ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తలుపూరి బుల్లబ్బాయి, సిర్రా నరసింహమూర్తి, కుసుమే జయరాజు, తోటపల్లి సత్యనారాయణ, బొర్రా ధర్మారావు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

జెవివి సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాళ్ల

ప్రస్తుత సమాజంలో ప్రపంచంతో పోటీ పడాలంటే విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు చుండూరి సాయిబాబు అన్నారు. పెదఅమిరంలో జెవివి సైన్స్ క్యాలెండర్‌ను మిత్ర మెడికేర్ హాస్పిటల్లో జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు చుండూరి సాయిబాబు శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చుండూరి మల్లీశ్వరి, డాక్టర్ చుండూరి విక్రాంత్, డాక్టర్ చుండూరి ప్రియాంక, డాక్టర్ కర్ర ప్రశాంత్, డాక్టర్ కాకులపాటి శ్రీ వర్ధన్, జెవివి జిల్లా అధ్యక్షులు చింతపల్లి ప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శి జె.రామ లక్ష్మణరావు, కోశాధికారి మల్లుల శ్రీనివాస్, చెకుముకి జిల్లా కన్వీనర్ రేపాక వెంకన్న బాబు, జెవివి నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 7వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు, విజయవాడ.

I.A. No. 1332/2019 in O.S. No. 198/2017

బిట్వీన్
కలసాని చుక్కమ్మ .... పిటీషనరు / ప్లెయింటిఫ్
అండ్
సంపతి కనకమ్మ (డైడ్) మరియు ఇతరులు
.... రెస్పాండెంట్లు / డిఫెండెంట్స్

R5: సంపతి నాగ రజని కుమారి, భర్త : (లేటు) శ్రీనివాసరావు, హిందూ, వయస్సు 40 సం॥లు
R6: సంపతి వంశీకృష్ణ, తండ్రి : లేటు శ్రీనివాసరావు, హిందూ, వయస్సు 20 సం॥లు,
R7: సంపతి నరేంద్రరావు, తండ్రి : లేటు శ్రీనివాసరావు, హిందూ, వయస్సు 19 సం॥లు.
చిరునామా : R5 to R7 (Same address), R/o D.No. 25-22/1, వీరభద్రరావు, గ్రూప్ హౌస్, ఫస్ట్‌ఫ్లోర్, చైతన్య స్కూల్ దగ్గర, నూజివీడు - 521201

పై దావాలో R5, R6, R7 రెస్పాండెంట్లు/డిఫెండెంట్లు అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేసినందున సదరు శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. 06-01-2025 ఉదయం 10-30 గం.లకు కోర్టువారి ఎదుట హాజరై అభ్యంతరాలు వున్న యెడల స్వయంగా గానీ, లేదా మీ ప్లీడరుగారి ద్వారా గానీ తెలియేయగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 06-01-2025

జె.వరుణ్‌రాయ్,
డి.ఆదినారాయణరెడ్డి,
న్యాయవాదులు,
విజయవాడ-2.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 289/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
బొర్రా వెంకటేశ్వరరావు అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: బొర్రా వెంకటేశ్వరరావు, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 2-30, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాము, S/o. మోహనరావు, డోర్ నెం. 4-120, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 02--01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ 7వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు, విజయవాడ.

I.A. No. 1333/2019 in O.S. No. 198/2017

బిట్వీన్
కలసాని చుక్కమ్మ .... పిటీషనరు / ప్లెయింటిఫ్
అండ్
సంపతి కనకమ్మ (డైడ్) మరియు ఇతరులు
.... రెస్పాండెంట్లు / డిఫెండెంట్స్

R5: సంపతి నాగ రజని కుమారి, భర్త : (లేటు) శ్రీనివాసరావు, హిందూ, వయస్సు 40 సం॥లు
R6: సంపతి వంశీకృష్ణ, తండ్రి : లేటు శ్రీనివాసరావు, హిందూ, వయస్సు 20 సం॥లు,
R7: సంపతి నరేంద్రరావు, తండ్రి : లేటు శ్రీనివాసరావు, హిందూ, వయస్సు 19 సం॥లు.
చిరునామా : R5 to R7 (Same address), R/o D.No. 25-22/1, వీరభద్రరావు, గ్రూప్ హౌస్, ఫస్ట్‌ఫ్లోర్, చైతన్య స్కూల్ దగ్గర, నూజివీడు - 521201

పై దావాలో R5, R6, R7 రెస్పాండెంట్లు/డిఫెండెంట్లు అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేసినందున సదరు శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. 06-01-2025 ఉదయం 10-30 గం.లకు కోర్టువారి ఎదుట హాజరై అభ్యంతరాలు వున్న యెడల స్వయంగా గానీ, లేదా మీ ప్లీడరుగారి ద్వారా గానీ తెలియేయగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 06-01-2025

జె.వరుణ్‌రాయ్,
డి.ఆదినారాయణరెడ్డి,
న్యాయవాదులు,
విజయవాడ-2.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 221/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
పితాని సత్యనారాయణ అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: పితాని సత్యనారాయణ, S/o. గాంధీ, డోర్ నెం. 21-4-15, 19వ బ్లాకు, బంగారువారి చెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాజేశ్వరరావు, S/o. వెంకటరత్నం, డోర్ నెం. 4-85, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 02-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 143/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
ఆరేపల్లి లక్ష్మీతులసి అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి లక్ష్మీతులసి, W/o. నారాయణరావు, డోర్ నెం. 4-102, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 02-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 295/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కట్టా ప్రియాంక అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కట్టా ప్రియాంక, W/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-3/C, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 19-5-11, 19వ బ్లాకు, బంగారువారి చెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 02-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 349/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
ఆరేపల్లి రాధామాధవి అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి రాధామాధవి, W/o. సత్యనారాయణ, డోర్ నెం. 3-108, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: తొంటా జ్యోతిలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 25-11-14/1, రామయ్యహాలు వీధి, 14వ బ్లాకు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 07-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514